క్లుప్తంగా

రేపు 'ఎవ్వనిచే జనించు' నాటిక ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: వనం కృష్ణరాయల కళాపరిషత్, ప్రజా నాట్యమండలి ఆధ్వర్యాన ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 'ఎవ్వనిచే జనించు' నాటిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ఈ ప్రదర్శన మొదలవుతుందని నెలనెలా వెన్నెల నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏఎస్.కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు కూడా ఉంటాయని పేర్కొన్నారు.

కామర్స్ విద్యతో ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఆర్‌జేసీ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: కామర్స్ విద్యనభ్యసించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్‌బీఐటీ, ఆర్‌జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. నగరంలోని ఆర్‌జేసీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కామర్స్ డే నిర్వహించగా ఆయన మాట్లాడారు. చార్టెడ్ అకౌంటెంట్ల అవసరం పెరుగుతున్న నేపథ్యాన కామర్స్ విద్య పూర్తిచేస్తే మెరుగైన ఉపాధి ఉంటుందని చెప్పారు. ప్రిన్సిపాళ్లు ఎం.శివకుమార్, ఎస్.లక్ష్మీపతి, అధ్యాపకులు ఎ.లింగయ్య, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తిరుమలాయపాలెం: అకాల వర్షాలు గాలిదుమారంతో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పిండిప్రోలులో చావగాని ఉపేందర్ అనే రైతు మొక్కజొన్న పంటను పరిశీలించారు. వ్యవసాయాధికారులు అరకొరగా నష్టం అంచనాను వెయ్యకుండా సమగ్రంగా విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. మామిడి, వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రాచీన కళలను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న విజేత

ఖమ్మంగాంధీచౌక్: ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన కళలను ప్రోత్సహించాలని ఖమ్మం మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని గుట్టలబజార్ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నటరాజ నృత్యనికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు ఆధ్వర్యంలో త్యాగరాజ 346 జయంతోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు, మెమెంటోలు అందించారు. అంబేడ్కర్ గురుకుల కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వల్లి, ఆయుర్వేద వైద్యురాలు అనసూర్య, మాధవరావు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పీఎస్-2
వినోద	విరూపాక్ష
సాయిరాం	ఈవిల్ డెడ్ రైజ్
ఆదిత్య	ఏజెంట్
శ్రీనివాస	ఏజెంట్
సుందర్	విద్యార్థి

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	40		10
కాకర	40	చుక్కకూర	2
బీర	46		10
దొండ	18	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	70	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	20	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	22	కొత్తిమీర	1
చామగడ్డ	50		15
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	50		15
సొర	16	-ఖమ్మం వ్యవసాయం	

బాలలు.. రారండోయ్..!

1వ తేదీ నుంచి బాలభవన్‌లో వేసవి శిక్షణ

- విద్యార్థులకు తర్ఫీదునిచ్చేలా కార్యాచరణ
- ఐదు అంశాల్లో శిక్షణకు ఏర్పాట్లు



శిక్షణ తరగతుల కోసం నిర్మించిన షెడ్డు



ఖమ్మం మామిళ్లగూడెంలోని బాలభవన్

ఖమ్మం సహకారనగర్: కొన్నేళ్ల క్రితంతో పోలిస్తే తల్లిదండ్రుల ఆలోచన ధోరణిలో మార్పు వచ్చింది. గతంలో పిల్లలను ఏ స్కూల్‌లో చదివించాం.. వేసవి సెలవుల్లో వచ్చే విద్యాసంవత్సరానికి ఎలా సిద్ధం చేయాలి, ఎక్కడ ట్యూషన్ చెప్పించాలి.. ఇలా తల్లిదండ్రులు ఆలోచించేవారు. కానీ విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వేసవి సెలవుల్లో విభిన్న అంశాల్లో శిక్షణ ఇప్పించాలని భావిస్తున్నారు. ఇందుకోసం సెలవులు వస్తుండగానే నృత్యం, సంగీతం, చేతివృత్తులు, క్రీడా శిక్షణ కోసం శిబిరాలు ఏర్పాటవుతున్నాయి. అయితే, ఇవన్నీ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఫీజు కట్టగలిగే వారి కోసం పరిమితమవుతున్నాయనే అపప్రద ఉంది. ఈ నేపథ్యాన జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో సైతం నామమాత్రమే ఫీజుతో వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటుకు సిద్ధమైంది. వచ్చే నెల 1 నుంచి 31వ తేదీ వరకు విభిన్న అంశాల్లో ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు.

శిక్షణకు సిద్ధం..

ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వివిధ సమ్మర్ క్యాంపులతో పాటు ప్రైవేట్‌గా సైతం పలు అంశాల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనూ నైపుణ్యాలను వెలికితీయడం, ప్రతిభ మరింత పదును పెట్టేలా మామిళ్లగూడెంలోని బాలభవన్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ఏడాది చిత్రలేఖనం, శాస్త్రీయ, జానపద నృత్యాలు, సంగీతం, క్రాఫ్ట్స్, టైలరింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

ఎవరైనా రావొచ్చు...

చదువుతో పాటు సంబంధం లేకుండా 5నుంచి 16 ఏళ్ల లోపు వయస్సు విద్యార్థులు బాలభవన్‌లో ఇచ్చే శిక్షణకు హాజరుకావొచ్చు. తమకు నచ్చిన అంశంలో తర్ఫీదు పొందేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. నెలపాటు ఎంపిక చేసుకున్న కోర్సులో శిక్షణ ఇచ్చి విద్యార్థులను తీర్చిదిద్దుతారు.

సద్వినియోగం చేసుకోవాలి



బాలభవన్‌లో వేసవి శిక్షణ శిబిరం వచ్చే నెల 1వ తేదీన మొదలవుతుంది. నెలంతా శిక్షణ తరగతులు ఉంటాయి. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమకు అంశంలో శిక్షణ తీసుకోవచ్చు. నామమాత్రంగా రూ.50 ఫీజు నిర్ణయించారు. ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– రాధ, సూపరింటెండెంట్, బాలభవన్

పంటనష్టంపై నివేదిక అందిస్తాం..



అప్పలనరసింహాపురం లో వరి పంటను పరిశీలిస్తున్న కొండపల్లి శ్రీరామ్

నేలకొండపల్లి: ఇటీవల కురిసిన అకాల వర్షంకు దెబ్బతిన్న పంటలను మండలంలోని వివిధ గ్రామాల్లో జిల్లా ఉపాధి కల్పనాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్ శుక్రవారం పర్యటించారు. మండలంలోని సదాశివాపురం, నాచేపల్లి, అప్పల నరసింహాపురం గ్రామాల్లో జరిగిన పంట నష్టం సర్వేను పరిశీలించారు. సంబంధిత అధికారులు పలు సూచనలు, సలహాలు అందించారు. నష్టం గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల నష్టం వివరాలను కలెక్టర్‌కు శనివారం నివేదికను అందించనున్నట్లు తెలిపారు. వరి, మొక్కజొన్న పంటలు ఎక్కువగా దెబ్బతిన్నట్టుగా గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎస్.విజయచంద్ర, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 32, 33, 35వ డివిజన్‌లలో సుడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సుడా నిధులతో నగరంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో మున్సిపల్ నిధులు, సీఎం ప్రత్యేక నిధులు, సుడా నిధులను వినియోగించి ఖమ్మంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దోన్‌వాన్ సరస్వతి, తోట ఉమారాణి, ఎల్లంపల్లి వెంకట్‌రావు, సుడా డైరెక్టర్లు మందడపు రామకృష్ణ, నాయకులు బోజెడ్ల రామ్మోహన్‌రావు, బాలిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల మహాసభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఇబ్రహిం

ఖమ్మంఅర్బన్: వచ్చేనెల 1న జరగనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల మహాసభను జయప్రదం చేయాలని డీలర్ల సంఘం ఖమ్మం అర్బన్ అధ్యక్షుడు ఇబ్రహిం కోరారు. ఖమ్మం అల్లీపురం రోడ్డులోని ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలర్లకు గౌరవ వేతనం సాధనతో పాటు ఇతర డిమాండ్లపై చర్చించడమే కాక భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు డీలర్లు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మోటమర్రి చంద్రశేఖర్ రావు, ఏ.కే.శేఖర్, మురళి, లగిశెట్టి వెంకటేశ్వర్లు, సుధాకర్, బిచ్చు, ఉమామహేశ్వరరావు, బాబు, శంకర్, ఖాజామియా, భద్రయ్య, ఉస్మాన్, నారాయణ, హరి, రాధాకృష్ణ, జయసూర్య పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినుల వీడ్కోలు సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా అనంతరం రిటైర్డు ఆర్‌జేడీ దర్శన్ కరాటే, టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించి అభినందించారు. సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మోడల్ ఎంసెట్, నీట్



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: ఎంసెట్, నీట్ రాసే విద్యార్థులకు అవగాహన కోసం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మోడల్ ఎంసెట్, నీట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు సంఘం జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల్లో ఉన్న భయాందోళన తొలిగించేందుకు ఈ మోడల్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ నిర్వహిస్తున్నామని, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు రూ.100 రుసుం వసూలు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారం కోసం 8106146993, 9398191241, 9666680674 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సుభాని, రాజ్, శివ, సతీష్, సందీప్, మణిదీప్, నవీన్, బిట్టు, భాష, వెంకటేష్, గోపి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన ఉండాలి



కార్మిక అధికారి వెంగమాంబను సత్కరిస్తున్న నాయకులు, తదితరులు

ఖమ్మంవ్యవసాయం: ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలపై కార్మికులు అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం సహాయ కార్మిక అధికారి వెంగమాంబ అన్నారు. శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న కార్మిక సంఘం కార్యాలయంలో టీఆర్‌ఎస్‌కేవీ ఖమ్మం నగర అధ్యక్షుడు నున్నా మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి వెంగమాంబ మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బోర్డులను ఏర్పాటు చేసి వారి ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం, కార్మిక సంఘాల ప్రతినిధులు ఆవుల శ్రీనివాసరావు, మరాఠి యాదయ్య, కనకం భద్రయ్య, సాదె శంకర్, కొత్త సైదిరెడ్డి, ఎస్‌కె పాషా, యర్రం రాంరెడ్డి ఎస్‌కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంఅర్బన్: ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నగరంలోని బల్లేపల్లిలో మే డే పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పేరాబోయిన వెంకన్న, ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్ మాట్లాడగావేముల ఉపేందర్, కిషన్ రావు, వెంకట్రావు లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

పేదలతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తాం

రఘునాథపాలెం: అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి పేదలకు ఇళ్ల స్థలాలు వేయిస్తామని పార్టీ మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఎస్.నవీన్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించాలని, మండలంలో ఉన్న అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు ఇవ్వాలని లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, తిరపయ్య, రహీంఖాన్, వెంకటేశ్వరరావు, నరేష్, గుగులోతు కుమార్, మంగ, సక్కుబాయి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్.ఇమామ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పద్యగాన పోటీలు



నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్యగాన పోటీల నిర్వాహకులు

ఖమ్మంగాంధీచౌక్: మహాకవి, స్వాతంత్ర్య సమర యోధుడు కాళ్లకూరి నారాయణరావు జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి పద్యగాన పోటీలు ఉత్సాహంగా సాగాయి. తొలుత కాళ్లకూరి నారాయణరావు చిత్ర పటానికి నిర్వాహకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీల్లో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన కంబాల శ్రీనివాస్ మొదటి బహుమతి, నేలకొండపల్లికి చెందిన తేజావత్ తేజ ద్వితీయ బహుమతి, ఇనపనూరి ఇంద్ర, కిషోర్‌రెడ్డిలు తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. చందాల కేశవదాసు కళాపరిషత్ అధ్యక్షుడు కొండపల్లి జగన్మోహన్‌రావు, వనం కృష్ణారావులు, సుబ్రమణ్య కుమార్, సినీ నటులు అక్కిరాజు సుందర రామకృష్ణ హరినాథ్, హైమావతి, కంచి దయానంద భూషణం పాల్గొన్నారు.

ప్రియదర్శిని కళాశాలలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్/ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యాన శుక్రవారం శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో వారిని ఆదుకున్నట్లు అవుతుందని తెలిపారు. అనంతరం ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు అపోహలు విడనాడి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వి.చంద్రమోహన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాళ్లు వి.రామారావు, ఎం.వెంకటేశ్వరరావుతో పాటు ధ్యాపకులు రవీంద్రరావు, విల్సన్, గోవర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల దళితరత్న అవార్డు స్వీకరించిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్‌ను శుక్రవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్కరించారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయనను సత్కరించాక తుమ్మల మాట్లాడారు. మాదిగ హక్కుల దండోరా నాయకులు వీరస్వామి, వెంకయ్య, నరేష్, దొంగల సతీష్, కొండపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

జడ్జిని కలిసిన జై భీమ్ అడ్వకేట్ల ఫోరం



జిల్లా జడ్జిని సత్కరించి స్వీట్లు అందజేస్తున్న ఫోరం నాయకులు

ఖమ్మంలీగల్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్.జగ్జీవన్‌కుమార్‌ను జైభీమ్ అడ్వకేట్ల ఫోరం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కర్లపూడి శ్రీనివాస్, స్వర్ణకుమారి, ఎక్కిరాల రాంబాబు, చరణ్, దిలీప్, కన్నాంబ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌షాపులో 12 రకాల సరుకులివ్వాలి

రఘునాథపాలెం: ప్రజలకు రేషన్‌షాపులు ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, సన్నబియ్యం ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో, దేశంలో నిత్యావసర ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నాయి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల మంగతాయి, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు ఇస్లావత్ స్వాతి, మండల కార్యదర్శి బాణోత్ పద్మ, పీవైఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్, నాయకులు ధారావత్ రవి, ఇస్లావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనం పెంచాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ఏడాదిలో 200 రోజులు పని కల్పించడంతో పాటు రోజు వేతనం రూ.600 ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వాల్యాతండాలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను ఆయన నాయకులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... పని ప్రాంతంలో కూలీలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, కొలతలు లేకుండా చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యాదగిరి, వి వెంకటప్పారావు, టి.పెద్దప్పయ్య, ఎం.బాబు, జి.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు కదం తొక్కాలి

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలో మేడే దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టీఆర్‌ఎస్‌కేవీ నగర అధ్యక్షులు నున్నా మాధవరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని టీఆర్‌ఎస్‌కేవీ కార్యాలయంలో వివిధ విభాగాల కార్మిక సంఘాల ప్రతినిధులతో మేడే సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ కార్మిక సంఘం కార్యాలయం నుంచి 150 ట్రాలీలతో వేలాది మంది కార్మికులతో ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. కార్మికుల పండుగ ఖమ్మంలో వెల్లువలా సాగాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కనకం భద్రయ్య, ఆవుల శ్రీనివాసరావు, సాద శంకర్, యర్రం రాంరెడ్డి, కొత్త సైదిరెడ్డి, ఎస్‌కె.పాషా, మరాఠి యాదయ్య, వీరబాబు, షరీఫ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె



తిరుమలాయపాలెం: దీక్షలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న నాయకులు

తిరుమలాయపాలెం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చెయ్యాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సాలె ఉపేందర్, భాస్కర్, నాయకులు తురక వెంకన్న, స్వామి, ముత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టి.కోటయ్య, వి.సృజన, ప్రధాన కార్యదర్శి కిషోర్, కోశాధికారి అనిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు పలువురు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు సంఘీభావం ప్రకటించి, ప్రసంగించారు. కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు.

రఘునాథపాలెం: రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు టెంట్ వేసి తమ నిరసన చేశారు. సీపీఎం మండల కార్యదర్శి నవీన్‌రెడ్డి సంఘీభావం వ్యక్తం చేశారు.



కూసుమంచిలో..



రఘునాథపాలెంలో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

వీరన్నస్వామి జాతర ప్రారంభం



స్వామివారి ఊరేగింపు

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న శ్రీ వీరన్నస్వామి జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. తొలుత వీరన్న స్వామిని రాజేశ్వరపురం కోట నుంచి గ్రామస్తులు ఊరేగింపుగా తీసుకొచ్చి, మోటాపురం ప్రజలకు అప్పగించారు. దీంతో డప్పు, వాయిద్యాలతో వీరన్నస్వామి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపుగా దేవాలయానికి తీసుకెళ్లారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దేవాలయంకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. గ్రామానికి చెందిన తండా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన లస్సీ కేంద్రానికి ఎస్సై జీ.స్రవంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చావా కోటయ్య, ప్రతినిధులు భాగం హనుమంతరావు, రావెళ్ల కృష్ణారావు, బాగం హేమంతరావు, ఏలూరి శ్రీనివాసరావు, రామారావు, వీరశేఖర్, బెల్లం వాసు, బొల్లినేని వెంకటేశ్వరరావు, చావా హరి, నంబూరి వెంకటేశ్వర్లు, ఇంటూరి అశోక్, రామోహన్ రావు పాల్గొన్నారు.